వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 09 సెప్టెంబర్ 2024


## అంగళ్ళులో ఇద్దరు ప్రైవేటు డ్రైవర్లపై కత్తులతో దాడి

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



కురబలకోట మండలం లోని అంగళ్ళులో ఇద్దరు ప్రైవేటు డ్రైవర్లపై పెద్దపల్లె శివారెడ్డి పేరు చెప్పి 20మంది రెండు కార్లలో వచ్చి శనివారం రాత్రి కత్తులతో దాడి చేశారు. కత్తులతో విచక్షణా రహితంగా పొడవడంతనో తెట్టు గ్రామం, మండెం వారిపల్లెకు చెందిన నిరంజన్‌రెడ్డి, సిటిఎంకు చెందిన ప్రసాద్ ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు బాధితులను చికిత్స కోసం వెంటనే ఆటోలో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. కేసు దర్యాప్తులో ఉందని ముదివేడు పోలీసులు తెలిపారు.

## వినాయక విగ్రహాన్ని సందర్శించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



వినాయక చవితి పండగ సందర్భంగా రాయచోటి పట్టణం లోని మాసాపేట 3వ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భం గా మంత్రి మాసా పేట గ్రామస్థులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మంత్రివర్యులను కలిసేందుకు మాసాపేట ప్రజలు నూతనోత్సాహంతో ముందుకు వచ్చారు.

## రాజంపేటలో అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు

### వాడవాడలా కొలువు తీరిన గణనాథుడు : వైవీఎన్ పల్లెలో 1.5లక్షలు పలికిన గణేష్ లడ్డు

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



గణములకు అధిపతి, ప్రథమ పూజితుడు, సకల విఘ్నాలను తొలగించే గణనాథుడి వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రెండవ రోజు ఆదివారం గణనాథులకు పూజలు జరిగాయి, వాడవాడలోనూ వెలసిన గణనాథుని విగ్రహాల వద్ద యువత "గణపతి పప్పా మోరియా" అంటూ నినాదాలు చేశారు. గణనాథుడి పూజలతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధ్యాత్మిక వైభవం కనిపించింది. గణేష్ వేడుకలతో విగ్రహాల ప్రాంగణాలు భక్తి పార్వశంతో మునిగాయి. రాజంపేట పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయం పక్కనే ఉన్న వినాయక నగర్‌లో వరసిద్ధి వినాయకుని ఆలయంలో వినాయక చవితి సంధర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరసిద్ధి వినాయకునికి అభిషేకాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. రాజంపేట మండలం ఎగువబసినాయుడు గారి పల్లెలో వినాయకుని నిమజ్జణానికి ముందు స్వామికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూ వేలం జరిగింది. గ్రామంలో పోటాపోటీగా లడ్డూ వేలంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ మండల కమిటీ అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు 1.05లక్షలకు స్వామి లడ్డును వేలంపాటలో దక్కించుకున్నాడు.

## వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలి

### - జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి

**చిన్నమండెం, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :**

వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినాయకునికి పూజలు చేయడం వల్ల విఘ్నతలు తొలగిపోతాయని, వినాయక చవితి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలన్నారు. జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడు ఉన్నట్లు చెప్పారు. ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత, సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నూతన విశ్వాసం, సంకల్పంతో సరికొత్త ప్రారంభాలు జిల్లా సమగ్రాభివృద్ధికి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



## ఒంటిమిట్ట రామయ్యను దర్శించుకున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

**ఒంటిమిట్ట, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట మండలం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పర్యటిస్తూ ముందుగా ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకని రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఇటీవల శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీటిని విడుదల చేసిన సందర్భంగా మరోసారి ఆయన స్థానిక నాయకులతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించి నీటి నిలువలు చెరువు పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం కల్లా వీధి నందు పర్యటిస్తూ మన్నూరు క్రిట్టయ్య ఆహ్వానం మేరకు వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రతిఒక్కరికీ విఘ్నేశ్వరుని ఆశీర్వాదం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్‌రాజు, ఒంటిమిట్ట శివారెడ్డి, యువ నాయకులు హరినాథ్‌రెడ్డి, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, నరసింహులు, ముని, మామిళ్ళ శ్రీహరి, రమణ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేద వైశ్యులకు ఆవోపా చేయూత



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):**

బద్వేలు ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి దాతల సహాకారంతో ప్రతి నెలా 300 పెన్షన్ , అల్పాహారం, మరియు అన్ని రకాల మందులను ఆవోపా కమిటి అందజేయడం జరుగుతుందని ఆవోపా కమిటి అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, సెక్రటరీ సివి.నాగేశ్వరరావు ,ఆవోపా స్టేట్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ చప్పరపు సుబ్బారావు, ఆవోపా మహిళా విభాగ అధ్యక్షురాలు మాధవిలత, ఆర్థిక కార్యదర్శి సుబ్రమణ్యం, ఉపాద్యక్షులు పైడిమర్రి సుబ్రమణ్యం, సుబ్బారావుతోపాటు పలువురు అన్నారు. ఆదివారం అమ్మవారి సన్నిధిలో పలువురు నిరుపేద ఆర్యవైశ్యులకు ఆవోపా పెన్షన్‌తోపాటు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఉచిత హోమియో క్యాంపు నిర్వహించిన గంగిశెట్టి వంశీకి మెరిట్ అవార్డును అందజేసినట్లు వారు తెలిపారు. నిరుపేద వైశ్యులకు ఆవోపా కమిటి ఆసరా ఎప్పుడూ ఉంటుందని, సేవ చేయడమే ఆవోపా లక్ష్యమని నూకల రెడ్డెయ్యతోపాటు పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో పెసల శ్రీవాణి,గ ంగిశెట్టి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కడప రిమ్స్‌లో ఆందోళన

### - డీజేలను ఆపివేయాలన్న పోలీసులు - పోలీసులతో వాగ్వాదం
### - ఆందోళన చేసిన వైద్య విద్యార్థులు
### - కడప డీఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్

**కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

నగర శివార్లలోని రిమ్స్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఆవరణలో వినాయక చవితి సందర్భంగా శనివారం రాత్రి వైద్య విద్యార్థులకు, రిమ్స్ పోలీసులకు వాగ్వాదం జరిగి చివరకు ఆందోళనకు దారి తీసింది. పోలీసుల అనుమతితోనే తాము వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని డీజేలు పెట్టుకున్నామని పోలీసులు వచ్చి రావడంతోనే తమను అడ్డుకున్నారని వైద్య విద్యార్థులు ఆరోపించారు. ఔట్‌పోస్టు పోలీసు స్టేషన్ వద్ద వైద్య విద్యార్థులు తమను ఎస్సై దుర్భాషలాడారని అతనిపై పోలలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సీఐలు, ఎస్సైలు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ వంతుగా కృషి చేశారు. ఆదివారం పోలీసులను, వైద్య విద్యార్థులను, వారి అధికారులను అందరినీ కడప డీఎస్పీ కార్యాలయానికి ఇన్‌ఛార్జి డీఎస్పీ, అదనపు ఎస్పీ జి.వెంకట రాముడు పిలిపించి ఇరువైపుల వారిని విచారించి కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

## వినాయక నిమజ్జనం ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**ఇన్‌చార్జి డీఎస్పీ సుధాకర్**

**పీలేరు, సెప్టెంబరు 08( ప్రభాతవార్త)ః**



సోమవారం పట్టణంలో నిర్వహించనున్న వినాయక విగ్రహాల ఊరేగింపు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ప్రజలు నిర్వహించుకోవాలని ఇన్‌చార్జి డీఎస్పీ ఎన్.సుధాకర్ అన్నారు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరులో సోమవారం గణేష్ నిమజ్జనం పెద్దఎత్తున ప్రజలు పాల్గొని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉదయం 10 గంటలకు ఊరేగింపు మొదలై రాత్రి 01 గంట లోపు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో 70 మంది పోలీసు సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఆర్‌ఓబీ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా బైపాస్ మార్గంలో బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం అయ్యపునాయుని చెరువులో నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లును పరిశీలించారు. ఈసమావేశంలో ఇన్‌చార్జి సీఐ కె.రెడ్డిశేఖర్‌రెడ్డి ఎస్సై బాలకష్ణ పాల్గొన్నారు.

## బద్వేలులో వైభవంగా వినాయక చవితి వేడుకలు

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలో శనివారం నుంచి వినాయక చవితి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్యవర్తక సంఘం ఆధ్వర్యంలోనూ, ఎన్‌జీవో కాలనీ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, అమ్మవారిశాలవీధి, మహాలక్ష్మి ఆలయం, వీరభద్ర స్వామి గుడి, అశోక్‌నగర్,ఎన్‌జీవో కాలనీ, సుమోస్టాండు, బెస్తవీధి, గాండ్లవీధి, అబ్బరాతి వీధి, కోట, మిద్దెలవారిపాళెం వీధులతో పాటు వెంకటయ్యనగర్, పూలబావివీధి, రాజుగారివీధి, గాండ్లవీధి, పప్పులవీదిలతో మున్సిపాలిటీలోని పలుచోట్ల ఉంచిన గణ నాథులను భక్తులు దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలోభాగంగా 120 విగ్రహాలకు పోలీసు అనుమతి తీసుకోవడం జరిగిందని, నేడు మూడవ రోజును పురస్కరించుకుని 90శాతం పైగా విగ్రహాలు నిమజ్జనం చేయనుండగా మరికొన్నింటి 5వ రోజు, 9వ రోజు 11వ రోజులలో నిమజ్జనం చేయనున్నట్లు ఆయా వినాయక ఉత్సవ కమిటీలు తెలిపాయి. అలాగే వీరభద్ర స్వామి ఆలయం వద్ద వీఎస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





**స్వామివారిని దర్శించుకున్న పలువురు నాయకులు:**

సిద్దవటం రోడ్డులోని ఎన్‌జీవో కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని వైఎస్సార్‌సీపీ నాయకులు వంకెల పోలిరెడ్డి, జడ్పీటీసీ పోలిరెడ్డి, సర్పంచ్ జయరామిరెడ్డితో పాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఉత్సవ కమిటి వారు సాదరంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం పోలిరెడ్డి మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని , ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా వినాయకచవితి పండగ

### వాడవాడ వెలసిన వినాయక విగ్రహాలు : పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖులు



**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

వినాయకచవితి పండగను శనివారం పట్టణంలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాడవాడ వినాయక విగ్రహాలను భారీగా ఏర్పాటు చేసి వైభవంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాల్లో వినాయక చవితి పూజలు జరిగాయి. పలు వార్డుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి భజనలు చేశారు. సోమ, బుధవారాల్లో వినాయక విగ్రహాలను భారీగా ఊరేగింపుతో నిమజ్జనం చేయనున్నారు. ఇళ్ళల్లోనే పలువురు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. పట్టణంతోపాటు రూరల్ మండలంలో కూడా వినాయక చవితిపండగను ఘనంగా జరిపారు. టిడిపి,జనసేన, బిజెపి, కాంగ్రెస్, వైకాపా నాయకులు వినాయక విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయక చవితి పండగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా డిఎస్పి కొండయ్యనాయుడు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## వినాయక చవితి వేడుకల్లో సుగవాసి





**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**

వినాయక చవితి వేడుకల్లో రాజకీయ సందడి కన్పించింది. తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు ఒంటిమిట్ట, సిద్ధవటం, రాజంపేట మండలాల్లో పర్యటించి స్థానికంగా జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. ఒంటిమిట్ట కల్లా వీధిలో గణేష్ మండపంలో నిర్వాహకులు జగన్ రాజును దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. అలాగే బాకరాపేటలో స్థానిక సర్పంచ్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటైన గణేష్ మండపంలో వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా జ్యోతి గ్రామంలో వినాయక చవితి పూజల్లో పాల్గొన్నారు. రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక అమ్మవారి శాల, ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో బాల సుబ్రమణ్యం పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో కూడ పాల్గొన్నారు.

## కేషకండన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనంతపురం గ్రామ పంచాయతీ హరిజనవాడ గ్రామస్థులు చిట్లూరి వారి కేషకండన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖా మంత్రి మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులు, ప్రజలు లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికి దుషాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువ నాయకులు మదన్ హోహన్.మాజీ జడ్పిటీసీ నాగ సుబ్బారెడ్డి,గురుస్వామి వెంకటేశ్వర్లు, సహదేవ,ఆంజనేయులు,రమణయ్య,గురునాథ,తదితరులు పాల్గొన్నారు.

## సినిమా హీరో మహేష్ ఇంటిలో చోరీ

### - రూ.10లక్షల నగదు, 15తులాల బంగారు అపహరణ
### - ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

**పులివెందుల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ః**

పులివెందులలో ఆదివారం మధ్యాహ్నం హీరో మహేష్ ఇంటిలో చోరీ జరిగింది. ఈ చోరీలో రూ.10లక్షల నగదు, 15 తులాల బంగారును దుండగులు అపహరించుకుని వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పట్టణంలోని షాదీఖానా వెనుకభాగంలో మా ఊరి సినిమా హీరో మహేష్ నివసిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటిలోకి చొరబడి బీరువాలో ఉన్న రూ.10లక్షల నగదు, 15 తులాల బంగారును దొంగలు తీసుకువెళ్లినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కడప నుండి క్లూస్ టీమ్‌ను రప్పించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. హీరో మహేష్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. పులివెందులలో ఈ మధ్యకాలంలో తరచుగా ఈ దొంగతనాలు జరుగుతూ ఉండడం విశేషం. దొంగతనాలు అరికట్టేందుకు పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలని పులివెందుల వాసులు కోరుతున్నారు.

## భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



భార్య కాపురానికి రాలేదన్న మనస్థాపంతో పురుగులమందు తాగి భర్త ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన గుర్రంకొండ మండలంలో ఆదివారం వెలుగుచూసింది. పోలీసుల వివరాల మేరకు గుర్రంకొండ మండలం, ఎల్లుట్లగ్రామం, కల్లూరుపల్లెకు చెందిన రైతు శ్రీనివాసులు(46) భార్యలక్ష్మి నాలుగురోజుల క్రితం భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్ళింది. కాపురానికి రావాలని భార్యను భర్త కోరినా ఆమె రాలేదు. దీంతో మనస్థాపానికి గురైన శ్రీనివాసులు పురుగులమందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని గుర్రంకొండ పోలీసులు తెలిపారు.

## తెలుగు ఉపాధ్యాయునికి అవార్డు ప్రధానం

మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :




పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సి.గోపినాథ్‌కు పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు ప్రధానం చేశారు. పుంగనూరుకు చెందిన తెలుగు ఉపాధ్యాయునిగా చైతన్య టెక్నో స్కూల్‌లో పనిచేస్తున్నారు. ఈ పాధ్యాయునికి పాన్ ఇండియా ఐకానిక్ అవార్డును గుంటూరులోని నెక్స్ జెన్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణావు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు పొందిన ఉపాధ్యాయున్ని స్థానిక ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వరద బాధితులకు 38,642 రూపాయలు ఆర్థిక సాయం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



వరద బాధితులకు తమ వంతు ఆర్థిక సాయంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె టౌన్ మొత్తం వాడ వాడలా తిరిగి దాదాపుగా 38,642 రూపాయలు సి.యం.రిలీఫ్ ఫండ్ కు పంపినట్లు వెంకటేశ్వర స్వామి సేవా సమతితి కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సేవా సమితి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలలో వరద బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ వరదల వల్ల ఎన్నో కుటుంబాలు జలమయయ్యాయని, ఆర్థిక నష్టం వాటిల్లిందని, అందుకే శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు లక్కిరెడ్డిపల్లె టౌన్ మొత్తం వాడ వాడలా తిరిగి నగదును సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపినట్లు వారు తెలిపారు. ఇలాగే మిగిలిన వారు స్పందించి వరద బాదితులను ఆదుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కడియాల వెంకట ప్రసాద్, విశ్వనాధ, వెంకట సుబ్బారెడ్డి, కావలి ఆంజనేయులు, పక్కీరయ్య, వెంకటేశ్వర్లు, బండపల్లి శ్రీనివాసులు, సాయి చరణ్ యాదవ్, వెంకటకృష్ణ, మల్లయ్య, అహ్మద్, గోవిందు శ్రీకాంత్, ఏడు కొండలు పాల్గొన్నారు.

## అభిలాష కృషికి ప్రోత్సాహం అవసరం

పీలేరు, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:




అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న కషికి ప్రజల నుంచి ప్రోత్సాహం, సహకారం చాలా అవసరమని వక్తలు కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లె రాధాకష్ణ 136వ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం మహతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యారంగంతో పాటు వేర్వేరు రంగాల్లో సేవలు అందిస్తున్న గురువులను, డాక్టర్ సర్వేపల్లె రాధాకష్ణ జీవిత సాఫల్య బంగారు నంది, ఎక్సలెన్సీ ఉత్తమ గురువుల పురస్కారాలతో సత్కరించుకుంది, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సీహెచ్ అప్పారావు, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి. ఉమ, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్ మాట్లాడుతూ అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్.సరోజనమ్మ రెండు తెలుగు రాష్ట్రాల్లోను పేద ప్రజలకు అండగా ఉంటూ తన నిస్వార్థ సేవలు అందిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి సేవా తత్పరులకు సమాజం తగిన తోడ్పాడు అందివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్థానికంగా ఖాదర్‌బాషా షేక్, డాక్టర్ యోగీష్‌బాబు తుంగ, కె.విజితలు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస.సరోజనమ్మకు అండగా నిలిచి తోడ్పాటు అందివ్వడం ప్రశంసనీయమని తెలిపారు. ఈసందర్భంగా వక్తలు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ సర్వేపల్లె రాధాకష్ణన్ సేవలు స్మరించుకున్నారు. ఆయన విద్యావేత్తగా, పండితులుగా , భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండో సారి రాష్ట్రపతిగా సేవలు అందించారని ఉపాధ్యాయ వత్తి పట్ల ఆయనకున్న గౌరవం అంకిత భావాన్ని గుర్తించి అతని జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకున్నారు.

## బ్రాహ్మణ సంఘం గణేష్ నిమజ్జన కార్యక్రమం

పీలేరు, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:



పీలేరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శివరామపురం నందు శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయం నందుగల గార్గేయ నది నందు శ్రీవినాయక నిమజ్జనం కార్యక్రమం 8వ తేదీ సాయం త్రం 6గంటలకు భక్తిశ్రద్ధలతో కోలాహలంగా జరిగింది. షోడశ గౌరీ దేవికి , బొజ్జగణపయ్యలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. మహిళలు గౌరీదేవి, గణపతులపై గానాలాపన గావించారు. బ్రాహ్మణ సంఘ సభ్యులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీలేరు బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తెనాలి శేషగిరిరావు, ఉద్యా ఫణీంద్రశర్మ, నరసింహామూర్తి, తెనాలి రామసుబ్రహ్మణ్యం, విశ్రాంత బ్యాంకు మేనేజరు విరూపాక్షం కాశీవిశ్వనాథ్, సూత్రం కిరణ్‌కుమార్‌శర్మ, జీవీఎస్ ఆర్‌కే ప్రసాద్, విరూపాక్షం విశ్వనాథ్, విరూపాక్షం ఉదయ్ చంద్, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు , శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా వినాయకచవితి వేడుకలు

పీలేరు, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పీలేరు, కలికిరి, కలకడ, కేవి.పల్లె, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలలో వాడవాడలా శనివారం వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించారు. కొన్ని గ్రామాల్లో వీధివీధికి వినాయక విగ్రహాల ప్రతిష్ట చేపట్టారు. ఈసందర్భంగా పచ్చని పందిళ్లతో మందిరాలను నిర్మించారు. పచ్చని తోరణాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంగళవాయిద్యాల మధ్య వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వినాయక విగ్రహాలను నెలకొల్పారు. అనంతరం పట్టణంలోని అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రాహ్మణ వీదిలో వెలసిన శ్రీవినాయకస్వామి విగ్రహాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అలాగే గర్నిమిట్టలోని వినాయక విగ్రహం వద్ద ఎంపీటీసీ కస్తూరి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పీలేరు ఆర్టీసీ డిపోని ఉద్యోగులందరూ ఐకమత్యంతో కలిసి బస్టాండులో ఆవరణలోని గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి పి.రాము విచ్చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజరు బండ్లకుమార్, అసిస్టెంట్ మేనేజరు సుబ్బమ్మ సూపర్‌వైజర్ హరినాథరెడ్డి, హనీఫ్, బాబునాయక్, అసోసియేషన్ నాయకులు పి.ఎస్ఎం రాజు, రమణ, శ్రీహరి, ఆదినారాయణ, పీవి.నాయుడు, బీఆర్‌బీ నాయక్, ఎంహెచ్ నాయుడు, రఘు, మధు, టెంకాయల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య చల్లంగా చూడయ్యా

-ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



ఓ గణపయ్య మమల్ని ప్రజల్ని చల్లంగా చూడయ్య అంటూ రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు పట్టణంలోని ఉంగరాల నగర్ లో గణపతి పూజోత్సవంలో భాగంగా ఆయన రూపానంద రెడ్డి తయనుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రజల కోరిక మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజవర్గ ప్రజలకు సుఖశాంతులతో వర్ధిల్ల చేయాలని గణపతికి మొక్కలు చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో గణపతి పూజలు అద్భుతంగా జరుగుతున్నాయని తాను ముక్కా సాయి వికాస్ రెడ్డిలు నియోజవర్గంలో అన్ని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని చల్లని దీవెనలతో చూడాలని కోరుకున్నట్లు అరవ శ్రీధర్ సాయి వికాస్ రెడ్డిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రొప్పరపు అరవింద్, ఉంగరాల బ్రదర్స్, సుబ్బరామిరెడ్డి, తిరుపతి శేఖర్, ఉంగరాల వీధి యూత్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫిజియోథెరఫి డే

:అనాథ వృద్దులకు వైద్య పరీక్షలు, దుప్పట్ల పంపిణీ

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):




ప్రపంచ ఫిజియోథెరఫి డే సందర్భంగా పట్టణంలోని ఆనందనిలయం నిరాశ్రయుల ఆశ్రమం నందు ఆదివారం ఫిజియోథెరఫి వైద్యులు డాక్టర్ ఓ.జి.బాబు ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరఫి నిర్వహించి వారికి అవసరమైన మందులను, దుప్పట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిజియో థెరఫి అనేది శారీరక నొప్పులను తగ్గించడంతో పాటు వృద్ధాప్యంలో ఉన్నవారికి మానసిక అంగవైకల్య లోపాలను సరిచేయుటకు కావలసిన వ్యాయామ పద్ధతుల ద్వారా చాలా ఉపయోగం ఉందని, కీళ్ల, ఎముకలు, కండరాలు, ఆపరేషన్ చేసిన తదుపరి ఫిజియోథెరఫి వైద్యం ఎంతగానో ఉపయోగపడుతందన్నారు. ప్రపంచ ఫిజియోథెరఫి దినోత్సవం పురస్కరించుకుని అనాథ వృద్దుల మధ్య కేక్ కట్ చేసి వారికి దుప్పట్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరఫి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఓ.జి బాబు, సెక్రటరీ డాక్టర్ ఎన్.రామయ్య, ట్రెజరర్లు డాక్టర్ వైష్ణవి, డాక్టర్ శ్రీ ధరణి, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ తదితరుల పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి నిర్వాహకుల విజ్ఞప్తి

బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):



మండలంలో వివిధ గ్రామాలలో నెలకొల్పిన వినాయక విగ్రహాల కమిటి వారికి నిమజ్జన కార్యక్రమం చీకటి పడే సమయానికంటే ముందే వీలైనంత త్వరగా ముగించుకోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ అన్నారు. ఆయా ఉత్సవ కమిటి వారితో ఆయన మాట్లాడుతూ వినాయకుని ఊరేగింపు సమయంలో విద్యుత్‌వైర్లను గమనించుకుంటూ ఊరేగింపు సాగాలని, డీజే వంటి వాటికి అనుమతి లేదని, అలాగే ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నిమజ్జనానికి బ్రహ్మంసాగర్ డ్యాములోకి వెళ్తున్నపుడు పిల్లలను ,వృద్దులను , మహిళలను వెంట పెట్టుకుని రాకూడదని, మద్యం సేవించి డ్యాంలోనికి దిగరాదన్నారు. బ్రహ్మంసాగర్ నిమజ్జనం పూర్తయిన తర్వాత మీ వాహనాలను తిరిగి తెలుగుగంగ ఎడమ కాలువ మీదుగా రెసిడెన్షియల్ స్కూల్ మీదుగా వెళ్లవలసి ఉంటుందని కావున నిర్వాహకులు పోలీసువారికి సహకరించాలని పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు

బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యపరీక్షలు చేస్తున్నామని వైద్యాధికారి సుమంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (సీబీపీ) ద్వారా రక్తంలో ఎర్రరక్తకణాలు, తెల్ల రక్తకణాలు మరియు ప్లేట్ లెట్ కణాల సంఖ్య తెలియజేస్తుందన్నారు. అలాగే డెంగ్యూ జ్వరం యొక్క తీవ్రతను తెలుసుకోవచ్చని ఈ పరీక్షలను ప్రవేటు ఆసుపత్రిలో చేయించుకోవాలంటే వేలాది రూపాయలు వసూలు చేస్తారన్నారు. అలాగే వీటితోపాటు ఎంతో విలువైన టైఫాయిడ్, కొలెస్ట్రాల్, సీరం క్రియాటినిన్ (కిడ్నీల పనితీరు తెలుసుకునే పరీక్ష)యూరిన్ ఎగ్జామినేషన్ (మూత్రపరీక్ష) ఈసీజీ, హెపటైటిస్, గల్ల పరీక్ష (క్షయ, ఇతర ఊపిరితిత్తుల వ్యాదులకు)షుగర్, పరీక్షలను నిర్వహిస్తారని వేలాది రూపాయలు ఖర్చు అయ్యే పరీక్షలను ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తున్నారని అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ప్రతి నెలా 9వ తేదిన గర్భవతులకు సంబంధించి అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపాటు వీటితోపాటు నార్మల్ డెలివరిలు చేయబడునని, ప్రతి నెలా 104 వాహనం ద్వారా పల్లెలలో షుగర్, బీపీ, ఇతర సమస్యలకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆదివారాలలో కాకుండా మిగతా రోజులలో ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఉచిత సదుపాయాలు అందుతాయని తెలియజేశారు.

## ఘనంగా గణనాథుని పూజలు

– పలు వీధుల్లో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు

రాయచోటి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలోని పలు వీధుల్లో గణనాథునికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం గణనాథులను వీధుల్లో ఏర్పాటు చేసి శని ఆదివారాలు పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ గణనాథుని వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎక్కడ చూసినా గణనాథుని నినాదాలు రాయచోటి పట్టనం నడి బొడ్డున మారు మోగాయి. గణనాథుని సమీపాన గల భక్తులు విరివిగా పాల్గొని గణనాథునికి పండ్లు, పలాలు ఇచ్చి పూజలు నిర్వహించారు

## చిన్నారుల ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం

రాయచోటి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



పట్టణంలోని కొత్తపేట హనుమాన్ వీధిలో వినాయక చవితి పుర్కరించుకొని ఆ ప్రాంతంలోని చిన్నారులు చందాలు వేసుకొని వినాయకున్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల ఆధ్వర్యంలో గణేశునికి పూజలు నిర్వహించి పూజించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి విఘ్నేశ్వరునికి ఇష్టమైన వంటకాలు, పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ క్రమంలో ఆదివారం చిన్నారుల ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వీధిలో వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో చిన్నారులు, యువత పాల్గొని రంగులు చల్లుకొని చిందులు వేస్తూ సందడి చేశారు.

## యువ కథా రచయిత వేంపల్లి షరీఫ్‌కు అభినందనలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లి షరీఫ్ రాసిన ఆకుపచ్చ ముగ్గు కథను పాఠ్యాంశంగా ఎంపిక చేయడం పట్ల కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఆదివారం నాడు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. బీఏ, బీకాం, బిఎస్‌సి, బిబిఏ చదువుతున్న విధ్యార్థులకు మూడో సెమిష్టర్ కింద ఈ కథను ఎంపిక చేశారు. రావిశాస్త్రి వంటి ప్రసిద్ధ రచయితలతో పాటు రాయలసీమకు చెందిన వేంపల్లి షరీఫ్ రచించిన కథను ఎంపిక చేయడం ఎంతో సంతోషదాయకం అన్నారు. జుమ్మా కథలతో ప్రసిద్ధుడైన షరీఫ్ ముస్లిం జీవితాలపై పలు కథలు రాసీ సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు అనేక పురస్కారాలు పొందడం కడప జిల్లాకు గర్వకారణం అన్నారు.

## గణనాధునికి ఘణంగా పూజలు..!

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



పట్టణంలోని కోనేటి కాల్వ వీధి, ఆకుల వీధి సందులో శ్రీ తిరుమల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు వినాయకుడుని ఏర్పాటుచేసి ఘణంగా పూజలు నిర్వహించారు. జై..జై..గణేష అంటూ శనివారం, ఆదివారం పట్టణంలోని కోనేటి కాల్వ వీధి ఆకుల సందులో శ్రీ తిరుమల గణపతి ఉత్సవ కమిటీ వారు గణేష ప్రతిమను ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. గణేషుని విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక విద్యుత్‌దీపాలంకరణ, సెట్టింగులతో కుడుములు, ఉండ్రాలత ప్రత్యేక నైవేద్యాలతో ఎలక్కాయలు, వివిధ రకాల పండ్లు, పుష్పాలతో విశేష పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు నాని, పండు, శివ, సూర్య, మణి, మధు, నరసింహా, సోలో నాని, షమీర్, చైతు, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అద్లెటిక్స్ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



బాషా అద్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ తేది ఆదివారం ఉదయం 9:30కు అనిమిసెంట్ మున్సిపల్ హైస్కూల్లో మైదానంలో అండర్ 18, 20, 23 స్త్రీ, పురుషులకు జిల్లా స్థాయి అద్లెటిక్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఇందులో జిల్లా నలుమూలల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 18, 20, 23 స్త్రీ పురుషులకు 100మీటర్లు, 200మీ, 400మీ, 1000మీ, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో క్రీడాంశాలలో పోటీ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మొదటి మరియు ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులను సెప్టెంబర్ నెల 14, 15, 16 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటి గుంటూరులో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అద్లెటిక్ ఛాంపియన్ షిప్‌కు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ బాషా, రాఘవేంద్ర, నాగేశ్వర రావు, అనిల్, ఖాదర్ రెడ్డి, దిలీప్, మురళీ, కుమార్, పెంచల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ఎస్సార్‌ఐటి, ఖాజామొహీద్దీన్ మరియు సీనియర్ క్రీడాకారులు రబ్బాని సహకరించారని వారందరికి నిర్వాహకులు అహ్మర్ బాషా, కార్యదర్శి బాషా అద్లెటిక్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక మండపాలను సందర్శించిన సీఐ

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):



వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలో ఎక్కడా ఎలాంటి అల్లర్లు సృష్టించకుండా ప్రశాంతంగా భక్తి, శ్రద్దలతో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు, సత్యనారాయణ, రవి కుమార్‌లు తెలిపారు. ఆదివారం సాయంత్రం అర్బన్ సీఐ రాజగోపాల్ తమ పోలీసు సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి అక్కడి ఉత్సవ కమిటి సభ్యులకు పలు సూచనలు చేశారు. నేడు వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో ఎక్కడ కూడా ఎలాంటి డీజేలు, బాణాసంచా తదితర వాటిని ప్రోత్సహించరాదన్నారు. భక్తి, శ్రద్దలతో స్వామివారి ఉత్సవాలను జరుపుకుని ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరిగేలా చూడాలని ఉత్సవ కమిటి సభ్యులకు సూచించారు.

## ఒంటిమిట్ట రామాలయంలో శాస్త్రోక్తంగా “బాలాలయం”

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో ఆదివారం ఆగమోక్తంగా “బాలాలయం” నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం అగ్నిప్రణయణం, దారు(చక్క) విగ్రహాలు, కుంభారాధన, అకల్మష హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం బాలలయ మహాశాంతిప్రోక్షణ నిర్వహించారు. భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో గర్భాలయంలో అభివృద్ధి పనుల కోసం బాలాలయం నిర్వహించారు. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల దారు(చక్క) విగ్రహాలు ఏర్పాటుచేశారు. సీతారామ లక్ష్మణులకు మహా సంప్రోక్షణ జరుగువరకు నిత్యకైంకర్యాలన్ని ఇక్కడే నిర్వహిస్తారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9:30నుంచి 10:30 గంటల మధ్య తులా లగ్నంలో బాలాలయ సంప్రోక్షణ శాస్త్రక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఈఓలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, సూపరిండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్ర దానం చేయడం అభినందనీయం : సుగవాసి

వీరబల్లి, సెప్టంబర్08, ప్రభాతవవార్త :

పేదలకు వస్త్రదానం చేయం అభినందనీయం అని రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. శనివారం ఆయన మండలంలోని సానిపాయ గ్రామ పంచాయితీ సర్పంచ్ నేతి ఆంజనేయులు వినాయక చవితి పర్వదినం సందర్బంగా పంచాయితీలోని సుమారు 500 మంది పేదలకు వస్త్రదానం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అథిదిగా రాజంపేట తెలుగుదేశం ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అథిదిగా వచ్చారు. ఈ సందర్బంగా ఆయన చేతుల మీదుగా వస్త్రదానం చేశారు. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమమంలో ఆయన మాట్లాడుతూ పేదలకు వస్త్రదానం చేయడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయితీలోని ప్రజల కు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి బాగోగులు చూడడం చాలా మంచి పరిణామం అన్నారు. అనంతరం సర్పంచ్ నేతి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ మధ్యనే తన కుమారుడు నేతి చంద్రబాబు పెళ్లి జరిగిందని ఆ పెళ్లిలో తమ పంచాయితీలోని ప్రజలకు వస్త్రదానం చేయాలనే తలంపుతోనే నేడు వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా ఈ కార్యక్రమము చేయడం జరిగిందని కావునా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 19 మద్యం బాటిట్లు స్వాధీనం

వీరబల్లి, సెప్టంబర్08, ప్రభాతవవార్త :

మండలంలోని సంఘంవాడ్లపల్లె పంచాయితీ ఎలకచెట్ల పల్లె వద్ద ముగ్గురు వ్యక్తుల నుండి 19 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మోహన్ నాయక్ తెలిపారు. అంతేగాకుండా వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా వినాయక ఉత్సవాలు

వీరబల్లి, సెప్టంబర్08, ప్రభాతవవార్త :

మండలంలోని శనివారం వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రజలు అదేవిధంగా ప్రతి గ్రామంలోని ప్రజలు తమ గృహాలలో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజ కార్యక్రమాలు చేశారు. అలాగే ప్రతి గ్రామంలో వినాయక చవితి పండుగను జరుపుకోవడమే కాకుండా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## అక్రమ నిర్మాణాలు అపాలంటూ రోడ్డుపై ధర్నా

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని జాతీయరహదారి పక్కనున్న సిరికల్చర్ కాలనీలో అక్రమ నిర్మాణ పనులను వెంటనే ఆపాలంటూ ఆదివారం బివైఎస్ నాయకులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ సిరికల్చర్ కాలనీలో ప్రభుత్వం రీలింగ్ అండ్ ట్విస్టింగ్ యూనిట్లు ఏర్పాటు కొరకు మంజూరు చేసిన స్థలాల్లో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. అనర్హులకు స్థలాలు కేటాయించి అర్హులకు అన్యాయం జరిగిందన్నారు. అనర్హులు చేపడుతున్న నిర్మాణ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ విషయంపై సిరికల్చర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోతోందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపి సిరికల్చర్ కాలనీలో అర్హులకు స్థలాలు కేటాయించి న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బాధితులు శ్రీనివాసులు, నాయకులు రవి, జగదీష్, ఆది, శశికుమార్, బాబాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీవారినగర్‌లో వినాయక లడ్డూకు వేలం పాటలు

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారి నగర్‌లో వినాయక విగ్రహం వద్ద స్వామివారి లడ్డూవేలం పాటను సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 12కేజిల బరువున్న వినాయక స్వామి లడ్డూ వేలంపాటల్లో భక్తులు పాల్గొనాలని కోరారు. శనివారం శ్రీవారినగర్‌లో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం స్వామివారిని నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనంలో భాగంగా లడ్డూవేలం పాట ఉంటుందన్నారు.

## సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత కంటి పరీక్షలు

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



పట్టణంలోని జీఆర్‌టి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ నందు ఆదివారం సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్యజిల్లా మదనపల్లె సభ్యులకు దృష్టి కంటి ఆసుపత్రి డాక్టర్ అగర్వాల్, మార్కెటింగ్ మేనేజర్ ఇమాన్యూవేల్‌లు చికిత్సలు నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలక్రిష్ణ, గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు జగన్‌మోహన్, శకుంతలమ్మలు ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్నారు.

## వేటగాళ్ళ ఉచ్చుకు బలైన కుటుంబాన్ని ఆదుకోవాలి

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



రూరల్ మండలంలోని సందిరెడ్డిపల్లె సమీపంలోని అడవిలో వేటగాళ్ళ ఉచ్చుకు బలైన రామచంద్రయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, కార్మికసంఘం జిల్లా కార్యదర్శి క్రిష్ణప్పలు డిమాండ్ చేశారు. ఆదివారం టేకులపాలెంలోని మృతిచెందిన రైతు కుటుంబసభ్యులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన రైతు అడవిలో తప్పిపోయిన మేకలను వెతకడానికి వెళ్ళగా అడవి జంతువుల కోసం వేసిన కరెంటు ఉచ్చులో చిక్కుకొని మృతి చెందాడన్నారు. కరెంటు తీగలను తీసినవారిపై చర్యలు తీసుకోవాలని మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## కొండకు దారేది

**కురబలకోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



అంగళ్ళు నుండి సిటిఎం వెళ్ళే రోడ్డు నుండి చిలకరాతిగుట్టకు పశువులదారి ఉంది. దాన్ని ప్రస్తుతం అక్రమించిన ప్రైవేటు వ్యక్తులు దారికి ఇరువైపులా దారికి అడ్డంగా రాతికూసాలతో ఇనుపకమ్మీ కంచె ఏర్పాటు చేసి పశువులకు, గొర్రెలకు దారిలేకుండా చేశారు. ఈ దారిని పూర్వంనుంచి మూసివేయడంతో పశువులు కాపరులకు ఇబ్బందిగా ఉందని అంటున్నారు. గత కొంతకాలంగా ఈ నిర్మాణ పనులు జరుగుతున్నా మండల రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టాదారులకు సర్వేనెంబర్ 759/6లో భూమి ధరకాసునత పట్టా కొండే వసంత భర్త వెంకటరమణ పేరున ఇవ్వగా రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి ఈ భూమిని ఆక్రమించి అందులో మొక్కలు నాటి ముళ్ళకంచే వేసి దారిలేకుండా చేశారు. ప్రస్తుతం దారికి అడ్డంగా భవన నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని సమకూర్చుకొన్నారు.

## వినాయక చవితి సంబరాలు

**రామసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



మండంలో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో నాగదేవతలకు ప్రీతిమైన నూగులు, పాలు, వచ్చి దారం చుట్టి మహిళలు నాగేదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహాగణపతికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. యువకులు గ్రామంలో సాంస్కృతికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించడానికి అధికసంఖ్యలో యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు. వినాయక చవితి వేడుకలు మండలంలో కోలాహలంగా జరుపుకొన్నారు.

## సీఎం సహాయనిధికి రూ.50వేలు విరాళం

**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ః**



ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి, సుకన్య దంపతులు సీఎం సహాయనిధికి రూ.50వేలు విరాళం చెక్కు రూపంలో అందించారు. ఈ చెకుకను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డికి అందించారు. విరాళం అందించిన దంపతులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచరు నరసింహారెడ్డి కుమారుడు భానుప్రకాష్‌రెడ్డి, కోడలు రమ్యారెడ్డి, టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, రఘునాథరెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, పసుపులేటి వీరభద్ర, మడకా శ్రీనివాసులు, గోగుల మల్లి, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణపై విస్తృత అవగాహన

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లో హిందూ ధర్మ పరిరక్షణపై ఆర్‌ఎస్‌ఎస్ విశ్వహిందూ పరిషత్, సమరసత హిందూ సంరక్షణ సమితి సభ్యులు, కళాకారులు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం వారు వాహనాలలో మండలంలోని ముద్దలదొడ్డి, కోసువారిపల్లి, పిచ్చెలవాండ్లపల్లి, ముదివేడు, మట్లివారిపల్లె పంచాయతీలలో ముమ్మరంగా పర్యటించి వినాయక విగ్రహాల వద్ద హిందూ ధర్మ పరిరక్షణ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అదే విధంగా మత మార్పిడిలకు పాల్పడరాదని మన హిందూ ధర్మం, సంరక్షణ, సంస్కృతి సంప్రదాయాలు, పురాతన కళల పట్ల హిందూ ధర్మ ప్రచారకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలతో మారుమూల గ్రామాలను మారు మోగించారు.

## తంబళ్లపల్లెలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో శనివారం వినాయక చవితి పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వినాయక యూత్ ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆదివారం వందలాదిగా భకక్తులు పూజలు నిర్వహించారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వినాయక యూత్ నిర్వాహకులు తెలిపారు. మండల వ్యాప్తంగా మారుమూల గ్రామా ల్లో మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా కోలాటాలు, చెక్కభజనలు, ముగ్గుల పోటీలు పలు రకాల కార్యక్రమాలతో కోలాహలంగా గ్రామీణులు పండగ చేసుకున్నారు. పండగ సందర్భంగా జీవనోపాధిఇ పట్టణాలకు వలస వెళ్లిన ప్రజలు తమ సొంత గ్రామాలకు చేరుకొని వినాయక చవితి పండగను జరుపుకోవడం విశేషం.

## మహిళలకు ముగ్గుల పోటీలు

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వినాయక చవితి పండగ సందర్భంగా స్థానిక ప్రజలు పెద్దఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు బస్టాండులో ఏర్పాటు చేసిన నిలువెత్తు వినాయక విగ్రహానికి స్థానిక భక్తులు పెద్దఎత్తున అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు, చెక్కభజనలతో పాటు ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అదే విధంగా మారుమూల గ్రామాలలో సైతం భజన కార్యక్రమాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. పండగ సందర్భంగా శ్రీప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, స్థానిక శివాలయంలో శివునితో పాటు వినాయకునికి వందలాదిగా మహిళలు పూజలు నిర్వహించారు.

## వైఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపిన విజయజ్యోతి

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :**

కడపజిల్లా కాంగ్రెస్ పార్టీకి నూతనంగా ఎన్నికైన ఎన్‌డి విజయజ్యోతి తన అభ్యర్థిత్వానికి కృషిచేసిన ఆ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డికి, పార్టీ ముఖ్య నాయకులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు కేసి. వేణుగోపాల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆమె తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసేవకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలకోసం పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు మరింత కృషిచేస్తానన్నారు. ప్రజలందరికీ చక్కని పాలన అందిందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనేనన్నారు. నేటి పార్టీలు తమ పార్టీలకు వత్తాసు పలికే వారికే వంత పాడుతున్నాయి తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదన్నారు. తనపై నమ్మకంతో పార్టీకి సేవ చేసేందుకు తనకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలను సందర్శించి ప్రతి కార్యకర్తను, నాయకులను సమన్వయపరిచి కాంగ్రెస్‌ఆపార్టీ ఆశయాలను ప్రణాళిక బద్దంగా ముందుకు తీసుకెళతానన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులుగా అఫ్జల్‌ఖాన్

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులుగా అఫ్జల్‌ఖాన్‌గా నియమితులయ్యారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి సిఫారసు మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి డైనమిక్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి డైనమిక్ లీడర్షిప్ ద్వారా కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన, సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు.

## ప్రక్కవారి భూమిలో ఉన్న 4 సెంట్లు భూమిని నాకు ఇప్పించండి

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు మండలం బొజ్జవారిపల్లెలో నివసిస్తున్న రైతు బుర్రి బాలయ్య అనే తన పొలంలో జగనన్నా భూసర్వే మేరకు ప్రక్క వారి భూమిలో ఉన్న నాలుగు సెంట్లు భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమి సమస్యను తీర్చాల్సిన అధికారులే సమస్యను సృష్టించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని బొజ్జవారిపల్లెలో ఎకరం నర్ర పొలం దాదాపు 60సంవత్సరాల క్రితం మా తల్లి కొనుగోలు చేసిందన్నారు. మా పొలం పక్కన 30సంవత్సరాల క్రితం చిన్న గంగయ్య పొలం కొని వారి పెద్ద కుమారుడు పెద్ద వెంకటసుబ్బయ్యకు 73సెంట్లు అతని భార్య శివమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. ఇలా చేతులు మారుతూ చివరకు మోహన్ అనే వ్యక్తికి 72సెంట్లు పొలం అమ్మారని తెలిపారు. చివరగా పొలాన్ని సీతంపల్లె వారికి అమ్మారని అయితే జగనన్న సర్వే పేరుతో మా గ్రామంలో కొలతలు వేసిన సర్వేయర్, ,విఆర్ఓ ఇతర అధికారులు నా పొలంలో నాలుగు సెంట్లు స్థలం పక్క వారికి వస్తుందని చెప్పినట్లు, అప్పటి నుంచి తగాదా మొదలైందని, మోహన్ అనే వ్యక్తి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య ప్రోద్భలంతో మోహన్ తమ్ముడు ఎర్రగుంట్ల కానిస్టేబుల్ అయిన రామచంద్ర బలవంతంతో సర్వేయర్, వీఆర్ఓలు ప్రలోభాలకు గురై మా పొలంతో గుంతలు తీసి రాళ్లు పాతారన్నారు. ఈ విశషయంపై జమ్మలమడుగు ఆర్డీవోకి విన్నవించుకున్నామని ప్రొద్దుటూరు తాసిల్దార్‌కు చెప్పామని మాకు న్యాయం జరగాలని వేడుకున్నారు. వీరి వల్ల మాకు ప్రాణహాని ఉందని, మాకు ఏం జరిగిన వీరే బాధ్యులని, దయచేసి ఆర్డీఓ, ఎమ్మార్వో మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో రైతు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయం చేయండి - సీపీఐ

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్ట్ పార్టీ యర్రగుంట్ల మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం నాడు విజయవాడ, గుంటూరు, ఏటూరు, బాపట్ల తదితర జిల్లాలలో వరద బాధితుల సహాయార్థం భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ రాష్ట్ర సమితి మరియు జిల్లా సమితుల పిలుపుమేరకు విరాళాల సేకరణ చేపట్టారు. 31వ తారీఖు నుండి విజయవాడ బుడమేరుకు గండి పడి విజయవాడలోని 40 శాతం నగరం మొత్తం వరదతో నిండిపోవడం అకక్డఇ లక్షలాది ప్రజలు కట్టుబట్టలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటకు రావడం అత్యంత దురదృష్టకరం. బాధితులను ఆదుకునేందుకు అన్ని రకాల ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టడం జరుగుతున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ తన వంతు సహకారాన్ని అందించేందుకు పిలుపుఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఆదివారం యర్రగుంట్ల మండలం యర్రగుంట్ల నగర పంచాయతీలో విరాళాల సేకరణను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, సీపీఐ జమ్మలమడుగు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం.నారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఎస్.రమేష్, డిడికెఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, చేనేత సంఘం జిల్లా కార్యదర్శి పల్లా వరప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవుడు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్.మస్తాన్, సీపీఐ మండల నాయకులు దాసరి సత్యనారాయణ రెడ్డి, బిఎం.షరీఫ్, ఆదినారాయణ రెడ్డి, ఇమాం సాహెబ్, సానబోయిన శ్రీనివాసులు, జిల్లా సమితి సభ్యులు గంగయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో ఘనంగా చవితి వేడుకలు

**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ః**



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి.వి.రమణ, మాజీ పులివెందుల ఇన్‌ఛార్జి డివి సుబ్బారెడ్డి, కావలి భానుకిరణ్, పోతిరెడ్డి శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ః**



క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు అని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనయతుల్లా అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆదివారం వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థళంలో సిరిగిరెడ్డి దివాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం మినీ క్రికెట్ టోర్నమెంట్‌ను నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మినీ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనయతుల్లా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఆసక్తి పెంచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతిరోజు క్రీడలు ఆడటంతో శారీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. క్రీడల వలన కూడా మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బాల వెంకటరెడ్డి, నాగిశెట్టి సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ముద్దనూరు పత్రికా విలేకరుల సంఘం అధ్యక్షుల ఎన్నిక

**ముద్దనూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండల విలేకరుల సంఘం అధ్యక్షుల ఎన్నిక ఆదివారం నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న వార్త విలేకరి బాలకృష్ణ ఆఫీస్ నందు మండల పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాక్షి విలేకరి కృష్ణ మోహన్, గౌరవ అధ్యక్షులుగా సూర్య విలేకరి రఘు, ఉపాధ్యక్షులు-1గా ప్రజాశక్తి విలేకరి ఏసుదాసు, ఉపాధ్యాక్షులుగా-2గా వార్త విలేకరి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సాయంకాలం దినపత్రికా విలేకరి భాస్కర్ బాబు, కార్యదర్శిగా విశాలాంధ్ర విలేకరి సుధాకర్, కో శాధికారిగా ప్రజాభూమి విలేకరి శ్రీను, కార్యవర్గ సభ్యులుగా జ్యోతి విలేకరి నందకుమార్, తరణం విలేకరి శివశంకర్‌ను సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్న అనంతరం సీనియర్ జర్నలిస్టులను శాలువాతో తోటి విలేకరులు సత్కరించారు. వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టులుగా గుర్తించి వారి సేవలకు గాను అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు తోటి పత్రికా విలేకరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పత్రికా విలేకరులకు పత్రికా రంగంలో ఎటువంటి సమస్యలు ఉన్న ముందు ఉండి సమస్యలను పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా పేర్కొన్నారు.

## ప్రొద్దుటూరు చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టే పాటను విడుదల చేసిన ప్రవీణ్

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పట్టణ గత చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే పాటను టిడిపి నాయకులు డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి విడుదల చేశారు. శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాటను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రొద్దుటూరు పట్టణానికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. ప్రొద్దుటూరు ఖ్యాతిని చాటి చెప్పే విధంగా ప్రొద్దుటూరు అంథం పేరుతో రూపొందించిన చక్కని పాటను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు ఖ్యాతిని ఇనుమడింపజేసే విధంగా రూపొందించిన టీం సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో అందరికి తెలిసే విధంగా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, విజయ్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**ప్రొద్దుటూరు బాలాజీనగర్ వాసుల విజ్ఞప్తి**

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని జమ్మలమడుగు రోడ్డు ఆర్‌సీఎం చర్చి ఎదురుగా ఉన్న బాలాజి నగర్‌లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేశారు. శనివారం అక్రమంగా నిర్మిస్తున్న దుకాణాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో అక్రమ కట్టడాలను అధికారులు ఎందుకు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. తమ వీధిలోకి వచ్చేందుకు వీధి మోటులో ఉన్నటువంటి ఇంటిని ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటిని కమర్షియల్ రూములుగా మారుస్తున్నారని, ఇలా మార్చడం వల్ల తమ కాలనీలోకి వచ్చేందుకు పోయేందుకు ఉన్న ఒకే దారి ఉండటం వలన ట్రాఫిక్ సమస్యలు ఎదురౌతాయని, ఈ వీధిలో మహిళలు, బాలికలు తిరగడానికి ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందన్నారు. మరియు అక్రమంగా నిర్మించే షాపులకు సంబంధించి వచ్చే వ్యక్తులతో ఏదైనా సమస్యలు ఎదురౌతాయని, ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ కాలనీ వాసులు ఈ అక్రమ నిర్మాణాలపై జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా స్థానిక మున్సిపల్ అధికారులను కలవాలని తెలిపారు అన్నారు. స్థానిక మున్సిపాల్టీలోని పట్టణ ప్రణాళిక అధికారి మునిరత్నంను సంప్రదించామని, అప్పుడు సిటీ ప్లానర్ వచ్చి, నిర్మాణాన్ని అడ్డుకున్నట్లే అడ్డుకొని మళ్లీ అక్రమ నిర్మాణం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రెసిడెన్షియల్ ఏరియాను కమర్షియల్ కాంప్లెక్స్‌గా మారుస్తున్న యాజమానులపై చర్యలు తీసుకొని ఆ నిర్మాణాన్ని ఆపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలి

**చిట్వేలి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



విఘ్నలను తొలగించే శ్రీ వినాయుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు యువ నాయకులు కాకర్ల నాగార్జున ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శ్రీధర్, యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి, ఎన్టీఆర్ నగర్ వినాయక సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేశారు. మత సామరస్యానికి ఐక్యతకు పండగలు దోహదపడతా యని వారన్నారు. వివాదాలకు తావు లేకుండా ఆనందోత్సాహాలతో జాగ్రత్తగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోటయ్య నాయుడు, సుధీర్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, వెంకటేష్ రాజు, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, యువత పాల్గొన్నారు.

## దేవస్థానం భూమిని ఆక్రమించారనడం అబద్ధం

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

మండలంలోని వెల్లటూరుకు చెందిన చెన్నకేశవస్వామి భూములు ఆక్రమణకు గురవుతున్నాయని దేవస్థానం ఈవో ఇచ్చిన పత్రికా ప్రకటన పలు పత్రికలలో రావడం తెలిసిందే. ఈ విషయంపై రోడ్డుపై నివాసముంటున్న కొద్ది మంది గృహ యజమానులు మాట్లాడుతూ వెల్లటూరి గ్రామ పొలానికి చెందిన సర్వే నెంబర్ 193/2లో 0.38 సెంట్ల స్థలం ప్రభుత్వానికి సంబంధించిందని సుమారు 40 సంవత్సరాల నుంచి మేము ఇక్కడ నివాసం ఉన్నామని ఇదే నెంబరులో ప్రభుత్వం వారు పేదలకు పట్టాలు ఇచ్చి ఉన్నారని కానీ కొద్ది మంది పెద్ద మనుషుల ముసుగులో వారి వారి స్వార్థం కోసం ఇది దేవాలయ భూమి అని ప్రచారం చేస్తూ పత్రికలకు ఎక్కడం తగదని హితవు పలికారు.

# విజయదుర్గా కాలనీలో ఘనంగా జరిగిన వినాయక చవితి ఉత్సవాలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



కడప నగరంలోని విజయ దుర్గా కాలనీలోని 4వ రోడ్డులో శ్రీశ్రీశ్రీ వరసిద్ది వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని 22వ వార్షికోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ దుర్గా దేవి ఆలయం వ్యవస్థా పకులు శ్రీ దుర్గా మల్లికార్జున రావు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, ఆర్.సుధాకర్, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సీఆర్ఐ సునీల్ జయంత్, సీఆర్ఐ పెద్ద సుబ్బరాయుడు, రాజారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, సాంబశివారెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథనాయుడు, విజయదుర్గా కాలనీ వాసులు, ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# కుల మతాలకు అతీతంగా వినాయక చవితి

**జమ్మలమడుగు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రతి ఏటటా జరుపుకుంటూ ప్రపంచంలోనే వినాయక చవితి పండగ కుల మతాలకు సంబంధం లేకుండా అందరూ పాల్గొన్నారు. మరియు ఈ పండగను జరుపుకుంటున్నారని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు అన్నారు. రాష్ట్ర హోం మినిస్టర్ అనిత ఏపీలో ఈ ఏడాది వినాయక చవితి రోజు నుంచి వినాయక స్వామి విగ్రహాల మీద పన్ను వేయడం వాటిని రూ.350 నుంచి వినాయక స్వామి విగ్రహాల సైజును బట్టి రూ.700 వేస్తామనడం అమౌంట్‌ను మీ సేవా కేంద్రాల వద్ద కట్టి రశీదు తీసుకోమనడం మంచి పద్ధతి కాదన్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మన వారు ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇటువంటి గొప్ప అనుభూతి, జాతి మొత్తం ప్రజలందరూ పాల్గొనే ఈ వినాయక చవితి పండగ మీరు వేసే పన్ను వెంటనే రద్దు చేయాలని కోరుకుంటున్నామన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



ఫ్రెండ్స్ యూత్ శంకరాపురం లో గణనాథుని సన్నిధిలో కంచి గోపీకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకు లు తుంగా రమణయ్య, ఉంగ రాల విజయ్, తుంగా కిరణ్, తుంగా మధు, శ్రీను సిద్దు, రా జా, కోలా మల్లి, తోట సుమన్, ప్రసాద్, టీడీపీ నాయకులు బాలిశెట్టి రవి తేజ, చిన్నబాబు, సిలాస్, రవి, శివ, సుబ్బారావు, ప్రకాష్, కమిటీ సభ్యులు, కోలలా రవితేజ, శ్రీనివాస్ రాజు, కోలా శ్రీను, సాయిపేట శ్రీను తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు.

# బ్లాక్ మ్యాజిక్ చిత్రం పోస్టర్లు ఆవిష్కరణ

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



కడప నగరంలోని ఆర్ఎస్ రోడ్డులోని జి.ప్రొడక్షన్స్ కార్యాల యంలో జి.ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మహాదేవరెడ్డి నిర్మాణ సమక్షంలో ప్రొడక్షన్ నెంబర్ 3 చిత్రం బ్లాక్ మ్యాజిక్ చిత్రం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖులు మడక చక్రధర్, నరేష్, శ్రీకాంత్, వేణుగోపాల్, షేక్ అమీర్ బాషా, మస్తాన్, గ్రాండ్ మూవీ రాయచోటి రాచయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కడప జిల్లా వాసులు సినిమా ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. చిత్ర నిర్మాత మహదేవ్‌రెడ్డి, సినిమా డైరెక్టర్ హబీబ్, దర్శక పర్యవేక్షణ పి.ప్రసాద్‌లను అభినందించారు. డైరెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా సినిమా కాబట్టి మన జిల్లాలో ఉన్న నటీ నటులకే అవకాశం కల్పిస్తూ ప్రతిభ ఉన్న వారికి గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. రాయలసీమలో ఉన్న కళాకారులు ఈ సినిమాలో నటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

అన్నదానం మహాదానమనని అందుకే పేదలకు అనాథలకు నిరాశ్రయులకు అన్నదానం చేస్తున్నట్లు శ్రీసాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కడప జడ్పీ కాంపౌండ్‌లో గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో టీడీపీ నాయకులు, శ్రీ సాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు, యాచకులకు, వృద్దులకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తిరుమల శెట్టి రఘురాం, మున్సిపల్ క్వార్టర్స్ శ్రీనివాసులు, వల్లిబాషా (బొమ్మన) జనసేన నాయకులు విజయ్‌కుమార్ స్వామి, మాదవరెడ్డి, పట్టణ నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహకులు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి

**రామాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



కుక్కల దాడిలో జింక మృతి చెందింది. శనివారం అడవి ప్రాంతం నుంచి కిందికి రావడంతో కుక్కలు వెంబడించి రామాపురం మండల కేంద్రానికి సమీపంలో సరస్వతిపల్లె క్రాస్ రోడ్డు సమీపంలో కుక్కల దాడిలో జింక మృతి చెందింది. సమా చారం తెలుసుకున్న ఫారెస్టు అధికా రులు జింకను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం జరిపిన అనంతరం అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లి ఖననం చేసినట్లు ఇన్‌ఛార్జి సెక్షన్ ఆఫీసర్ భరణికుమార్ తెలిపారు.

# వాడవాడల కొలువైన గణనాధులు

**దువ్వూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగ సంధర్భంగా శనివారం ప్రతి గ్రామంలోనూ, ప్రతి వీధిలోనూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు. సుమారు 116 వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసినట్లు పోలీసులు తెలిపా రు. శనివారం, ఆదివారం, సోమవారం వినాయ క విగ్రహాల మండపాలలో పూజలు నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మండల కేంద్రమైన దువ్వూరులోని కేసీ తెలుగు గంగా బంగ్లా, ఇందిరమ్మ కాలనీ, మారుతీ వీధిల లో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక విగ్రహాల నిమజన్న సోమవారం జరుగుతున్నందున మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ నిమజ్జనం జరిగే ప్రాంతా లను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవే క్షించారు. సోమవారం మండలంలోని ఇడమడక, కానగూడూరు, రాం సాయినగర్, భీమునిపాడు సమీపాన గల కేసీ కాలువలో నిమజ్జనం చేసుకో వాలని, అలాగే తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద నిమజ్జన కార్యక్రమం ఉంటుందని, అందుకు తగిన బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు. బందోబస్తు ఏర్పాట్లను ఏఎస్ఐ రామమూర్తి పర్యవేక్షణలో జరుగుతుంది. మూడు రోజుల పాటు విపాయక విగ్రహ పూజా కార్యక్రమంతో సోమవారం నిమజ్జన కార్యక్రమంతో పూర్తి అవుతాయి. అలాగే వినాయక విగ్రహాల మండపాల వద్ద కోలాట ప్రదర్శన, చెక్క భజన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

**చెన్నూరు, సెప్టంబర్08, ప్రభాతవవార్త :**



కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శనివారం చెన్నూరు నందు ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. చెన్నూరు పడమటి వీధికి చెందిన గుగ్గిళ్ల చాణిక్య కుమారుడు మోక్షనంద ర్ పుట్టిన రోజు సందర్బంగా రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆసుపత్రి రోగులకు ఉపయోగపడే ఆక్సిజన్ కాన్సెంట్రేటర్, నెబ్యులైజర్ ఐవి స్టాండ్ డిజిటల్ బిపి మానిటర్స్, మ్యాన్యువల్ బిపి సిఎహెచ్ఇసికె యు పి మిషన్ ఆక్సిజన్ ఫ్లో మీటర్, బెడ్ సైడ్ గ్రీన్ స్క్రీన్ స్టాండ్ లు అందజేశారు. రోగులకు అవసరమైన పరికరాలను అందించినందుకు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గుగ్గిళ్ల చాణిక్యను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా దృక్పదంలో ప్రజలకు మేలు చేసే విధంగా ఉపయోగపడినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మల మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు ఆవుల పవన్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 8 (ప్రభాతవార్త):**



పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం లో వినాయక చవితి వేడుకలను ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో మరియు ట్రస్ట్‌బోర్డు కమిటి సభ్యులు జొన్నల గడ్డ శ్రీధర్‌తో పాటు పలువురు కమిటి సభ్యుల ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు.

**వినాయకుడిని దర్శించుకున్న అర్బన్ ఎస్ఐ:**

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలోని వినాయకుడిని అర్బన్ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ ఆయన సతీమణి స్వర్ణలత స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో మరియు ట్రస్ట్‌బోర్డు కమిటి సభ్యులు జొన్నలగడ్డ శ్రీధర్‌తోపాటు పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ప్రజలందరూ వినాయకుని ఆశీస్సులతో అష్టైశ్వర్యాయాలు, ఆయురారోగ్యాల ధ్‌తో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

# వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్య

**చెన్నూరు, సెప్టంబర్08, ప్రభాతవవార్త :**





మండల వ్యాప్తంగా శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురష్క రించుకొని వాడ వాడలా బొజ్జ గణప య్యలను వీధి వీధినా ప్రజలు ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దారు. భక్తుల కు కనువిందు చేసే వినాయక విగ్రహా లను కొనుగోలు చేసి కమిటీలుగా ఏర్పడి చక్కని పందిర్లు వేసి రంగురం గుల విద్యుత్ దీపాలతో అలంకరిచి తీర్చి దిద్దారు. మండల కేంద్రంలో ప్రతి వీధిలోను వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రతి గ్రామము నందు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్దతిలో వినాయక ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. వినాయక చవితి పర్వదినం కావడంతె ఉదయం 6గంటల నుంచి ఆయా ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాల పూజలు నిర్వహించేందుకు వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట ఆయా కమిటీ నిర్వాహకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్బంగా శనివారం ఉదయం నుంచి ప్రతి ఇంటిలోనూ వినాయకుడిని కొలువు తీరుతున్నాడు. భక్తి శ్రద్దలతో కుటుంభ సభ్యులు వినాయకుడినికి పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం కొన్ని విగ్రహాలను పిల్లలు డప్పు వాయిద్యాల నడుమ పెన్నానది లో నిమజ్జనం చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ పురుషోత్తం రాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హైవే వంతెన వద్ద నిమజ్జనం జరిగే ప్రాంతాల్ని పరిశీలించి ఎటువంటి అవరోధాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.

# సిద్దవరం గ్రామంలో ఘనంగా గణనాధుని వేడుకలు

**పెనగలూరు, సెప్టంబర్08, ప్రభాతవవార్త :**



మండలంలోని దిగువ సిద్దవరం గ్రామంలోని ప్రజలు ఘనంగా వినా యకచవితి జరుపుకున్నారు. తరతరా లుగా ఆ గ్రామంలో ఎంతో భక్తి శ్రద్దల తో వినాయక చవితి జరుపుకుంటారు. సిద్దవరం అంటే సిద్దులు నివశించిన ప్రదేశం అని ఆగ్రామానికి చెందిన బ్రాహ్మణ పెద్దలు చెప్తారు. ఏ దేవుని కార్యం జరిగినా ఆ గ్రామంలో నిష్ఠగా పూజలు ఆచరిస్తారు. ఈ సారి కూడా ఆదేవిధంగా ఈ ఊరి పెద్దలు సిద్దవ రం పెంచలయ్య, వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ప్రజలు తెలిపారు. అలాగే వినాయక విగ్రహం వద్ద ఆ గ్రామానికి చెందిన యువకులు అన్నప్రసాదాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమంలో సిద్దవరం శ్రీకాంత్, జోరోపల్లె శివయ్య, సిద్దవరం హరీష్, సిద్దవరం నరేంద్ర సాయి, పులగూర వెంకటేష్, సిద్దవరం నవీన్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్యసేవలు అభినందనీయం

**గాలివీడు, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**



మానవతా స్వచ్ఛంధ సంస్థ గాలి వీడు శాఖ ఆధ్వర్యంలో శ్రీ వేంకటే శ్వర అరవింద్ హాస్పిటల్ తిరుపతి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశి బిరం నిర్వహించడం అభినందనీయ మని చిన్నమండెం మానవతా ఛైర్మన్ ఎం.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్యశిబి రానికి 200 మంది హాజరయ్యారు. వైద్య పరీక్షల అనంతరం అందులో 41 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారిని తిరుపతి అరవింద్ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా గాలివీడు ఛైర్మన్ సుబ్బిరెడ్డి, కన్వీనర్ శివారెడ్డి, చెంగల్‌రాజు, బండి హరి, రామకృష్ణారెడ్డి, డా.శంకర్, రమణారెడ్డి, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, సాయి, హీరా, వెంకట్రామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, చంద్రారెడ్డి, దామోదర్, డా.నరసింహులు, డా.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకునికి పూజలు

**రామాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో శనివారం నుంచి వినాయక చవితి పం డగ సందర్భంగా పల్లెల్లో విగ్రహాలను భారీగా ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి మహిళలు ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి చల్లగా చూడాలని వారు దేవున్ని ప్రార్థించారు. ప్రతి రోజు పూజలు చేస్తూ ప్రసాదాలను పంచి పెడుతూ టెంకాయలు కొడుతూ ప్రజ లు వారి వారి మొక్కుబడులను తీర్చు కున్నారు. ఉదయం ప్రసాదాలు, మధ్యాహ్నం భజనలు, రాత్రులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో సంతోషంగా దేవునికి పూజలు చేశారు.

# 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బద్వేల్ లీగల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త :**




జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సంచలన మేరకు కడప జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల పరిధిలో ఈ నెల 14న తారీఖు ఉదయం 10.30 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిం పబడుతుందని, లోక్ అదాలత్ అనేది ప్రత్యమ్నాయ వివాద పరిష్కార యంత్రాంగములలో ఒకటని, ఇది న్యాయస్థానములో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్‌లో ఉన్న వాజ్యములను సామరస్యంగా పరిష్కరించుకునే లేదా రాజీ చేసుకునే వేదిక అని, ఈ లోక్ అదాలత్‌లకు లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్టు-1987 ప్రకారం చట్టబద్ధమైన హోదా కల్పించబడిందని, ఇందులో యావన్మంది కక్షిదారులు రాజీపడదగ్గ యావత్తు వ్యాజ్యములు పరిష్కరించుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బద్వేలు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వై.పద్మశ్రీ, అడిషనల్ సివిల్ జడ్జి బి.గాయత్రి కోరారు. ఇందులో రాజీపడదగిన యావత్తు వ్యాజ్యములను ఇరు పార్టీల అంగీకారముతో సత్వర న్యాయ పరిష్కారం పొంది అధిక వ్యయ ప్రయాసలను త్యజించవలసినదిగాను మరియు న్యాయ స్థానములలో ఆవిస్బ్రంగా ఉన్న విదిఇద వ్యాజ్యముల సంఖ్యను తగ్గించి న్యాయస్థానాల సమయమును వృధా కాకుండా చూడాలని, ఇందలి తీర్పులు సుప్రీం కోర్టు తీర్పులతో సమానమన్నారు. బద్వేలు న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, న్యాయాధికారులు ఒ క ప్రకటనలో తెలియజేస్తూ ఈ అవకాశాన్ని యావన్మంది కక్షిదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

వినాయకచవితి పండుగ సందర్భంగా కడప అక్కాయపల్లి 48వ డివిజన్‌లో అక్కాయపల్లి యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడు...



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం



**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

సమాజాభివృద్ధికి తమవంతుగా కృషిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏపీయూడబ్ల్యూజే మండల కొత్త కమిటిని ఏర్పాటు చేశారు. మండల కమిటి అధ్యక్షునిగా వి.రఘునాథరెడ్డి, కార్యదర్శి బి.జయచంద్ర, కోశాధికారిగా ఖదీర్, గౌరవాధ్యక్షులు మహబూబ్‌బాషాతో పాటు మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి, జర్నలిస్టు స్పోర్ట్స్ రాష్ట్ర కన్వీనరు బి.శ్రీనాథరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు, ఎస్సై తిరుపాల్‌నాయక్, టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జి.వి.రమణ, నాయకుడు రజనీకాంత్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్‌లు హాజరై ప్రసంగించారు.

# గ్రామంలోనే తయారుచేసి ప్రతిష్టించిన మట్టి విగ్రహం

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



మట్టి విగ్రహాలను ప్రోత్సహిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం అనే నినాదం తో ప్రొద్దుటూరు మండలం తాళ్లమా పురం గ్రామం నందు కొత్త కొట్టాల్‌లో ని యువకులు శ్రీ ప్రసన్న రామచంద్ర స్వామి దేవస్థానం నందు కళాకారుడు కొర్రపాటి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కాణిపాక వరసిద్ది వినాయకుని ఆకారం లో మట్టి విగ్రహాన్ని తయారు చేసి శనివారం ప్రతిష్టించారు. ఈ సంధ ర్బంగా చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు భారీ ఎత్తున స్వామిని దర్శించుకొని వినూత్న తరహాలో పర్యా వరణాన్ని కాపాడే దిశగా ఆలోచన చేసిన గ్రామ యువకులకు పలువురు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. పర్యావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడే కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



లక్కిరెడ్డిపల్లె మండలంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకో వాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ సందర్బంగా ఆదివారం మండలంలోని స్టేట్ బ్యాంక్ సమీపం లో వెలసిన వినాయక ప్రతిమ వద్ద స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సందర్బంగా కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డి ని దుశ్యాలు వాళ్లతో సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ నగల్ల రఘునాధ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది భక్తులు వినాయక ప్రతిమలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి వారి భక్తిని చాటుకుంటున్నారు అన్నారు. దేవుడు దయవల్ల మంచి వర్షాలు కురిసి రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు చంద్ర, ప్రసాద్, వెంకటేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన గణనాధులు

**- గ్రామాల్లో సందడిగా గణేష్ నవరాత్రులు**

**గాలివీడు, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**



మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాధులు కొలువుదీరారు. వినాయక పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రూపాల్లో ఉన్న వినాయకులను ప్రతిష్టించి అంగరంగ వైభవంగా పూజలు చేస్తున్నారు. మమ్మేలా రావయ్యా... అంటూ విఘ్నేశ్వ రుడికి భక్తజనం స్వాగతం పలికి హారతులు పట్టారు. వినాయక చవితి సందర్భంగా వాడవాడలా నెలకొన్న లంబోదరుడికి రకరకాల నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్ దీపాలతో మండపాలు వెలిగిపోతు న్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా మండపాల వద్ద సందడి నెలకొంది. ఇండ్లలో ఉదయమే పుణ్యస్నానాలు నిర్వహించుకొని వినాయకుల విగ్రహాలను పూజించి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. వినాయక వ్రత నియమాలను పాటిస్తూ వ్రత కథ చదివారు. వివిధ మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నప్రసాదాల వితరణ గావించారు. ఇదిలా ఉండగా పూజాసామాగ్రి కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. రవిచంద్ర సీబీఎస్ఈ, గౌతమ్ స్కూల్ మేనేజ్‌మెంట్ శింటోఇమ్మానేయుల్, శైజుథామస్ ఆధ్వర్యంలో గౌతమ్ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఎస్పీ బంగ్లా వద్ద కూలిన కటౌట్

**కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

కడప నగరంలోని జిల్లా ఎస్పీ బంగ్లా నుంచి రాజారెడ్డివీధి వైపు వెళ్లే రోడ్డు ప్రారంభంలోనే కుడివైపున వినాయక చవితి పండగ సందర్భంగా శుభాకాంక్షలు పేరుతో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ ఆదివారం మధ్యాహ్నం రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో వాహనాలు కానీ, వాహనదారులు, పాదాచారులు ఎవరూ రాకపోవడంతో ప్రమాదం తృటిలో తప్పింది. సంఘటన జరిగిన వెంటనే స్థానికంగా విధులను నిర్వహిస్తున్నట్లు పోలీసులు హడావుడిగా వచ్చి కడప నగరపాలక సంస్థ వారికి సమాచారం ఇచ్చారు.